Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 310 పేజీలు 8 వెల : 5 ఆదివారం 10 మే 2026






# రాయలసీమ కాదు.. రాయల్ సీమ

## రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ఎక్స్‌లో బాబు పోస్ట్

**అమరావతి, మే 8 :** ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నెలూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బులెట్ బండి నడిపిన




సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు. 'కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా.. ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం' అంటూ ఆనాటి జ్ఞాపకాలను చంద్రబాబు పంచుకున్నారు.



# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి

శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక

అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ

నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం

ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు

02

# పోలీస్ అధికారి భార్య హత్య

## నేపాలీ గ్యాంగ్‌గా అనుమానం

క్లూ ఆధారంగా వేంగంగా విచారణ

నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మిడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు.



హైదరాబాద్, మే 8 : రిటైర్డ్ డీజీ భార్య తనుజాను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని -మిగతా 2 లో..

# వికసిత భారత్‌లో ప్రాజెక్టును పరిశీలించండి

## వికసిత భారత్‌లో ప్రాజెక్టును పరిశీలించండి

బిజెపి ప్రజాప్రతినిధులు మోడీకి వివరించాలి

ప్రాజెక్టుకు కేంద్రం సంపూర్ణ సహకారం ఇవ్వాలి

తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు

కొమురం భీం,మే8 :ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. నీటి లభ్యతపై

-మిగతా 2 లో..



# మూసీ తొలిదశ పనులకు ₹7,055 కోట్లు

తొలిదశలో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్

తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశం

ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు

కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో నిర్ణయం

02



మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది.



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| పారం ధర లైవ్ బర్డ్ | 135 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 162 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 251 (కిలో) |
| స్కిన్ లెస్ | 284 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74

# రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

## నరగంలో వరుస హత్యలు ఆందోళనకరం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, మే 8 : రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని -మిగతా 2 లో..



## తెలంగాణకు కేంద్ర సహకారంపై

# చర్చకు సిద్ధం

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు విమర్శలు మానితే మంచిది

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మే 8 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన -మిగతా 2 లో..





# నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల డంప్ స్వాధీనం

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలోని టోకే అడవుల్లో మావోయిస్టుల డంప్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీఎస్ఎఫ్, పోలీసు బలగాలు సంయుక్త ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు -మిగతా 2 లో..



# మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసుకోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.

# తెలంగాణకు కేంద్ర సహకారంపై చర్చకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని చెప్పారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు. గవర్నర్ చర్యలను బిజెపికి అంటగట్టి విమర్శించడం మానుకోవాలన్నారు.

# పంటలను కొనకుండా రైతులకు దగా

- కాంగ్రెస్ సర్కార్ తీరుపై హరీష్ మండిపాటు
- కెసిఆర్ హయాంలో విద్యారంగ తీరు భేష్
- నీతి ఆయోగ్ నివేదికే నిదర్శనమని వెల్లడి



**హైదరాబాద్, మే 8 :** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బీఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతులతోనే అధికారుల కాళ్లు మొక్కిస్తున్న ఘనత ఈ రేవంత్ సర్కార్‌దే అని విమర్శించారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటను ప్రభుత్వమే కొనకపోతే ఆ రైతన్నకు దిక్కెవరు అని ప్రశ్నించారు. కల్లాల్లో రోజుల తరబడి పంటకు కాపలా కాస్తూ, దిగులుతో అన్నదాతలు పిట్టల్లా రాలిపోతుంటే కళ్లప్పగించి చూడటం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమిటి అని హరీశ్ రావు ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాల్సిన పాలకులే ముప్పుతిప్పలు పెట్టి మరణశాసనం రాస్తుంటే, దిక్కుతోచని అన్నదాత 'నీ బాంచన్ పంట కొనండి' అని కాళ్లపై పడటం తప్ప ఇంకేం చేయగలడు అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్న కన్నీటి శాపం పాలకులను వదలదు.. ఆ పాపం వారిని నీడలా వెంటాడుతూనే ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే కేసీఆర్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై బీఆర్‌ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పదేళ్ల పాలనలో విద్యా రంగం అద్భుతమైన ప్రగతి సాధించిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ తేల్చిచెప్పిందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందంటూ కాంగ్రెస్, బీజేపీ, కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధాలని, సత్యదూరమని ఈ నివేదికతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన స్కూల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఇన్ ఇండియా నివేదిక బీఆర్‌ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి సాక్ష్యంగా నిలిచిందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో జీరో డ్రాపౌట్స్ నమోదును నీతి ఆయోగ్ ప్రశంసించిందని పేర్కొన్నారు. విద్యార్థుల నమోదు లో ముఖ్యంగా బాలికల విద్యలో తెలంగాణ జాతీయ సగటును మించి రికార్డు సృష్టించిందని చెప్పారు. పదేళ్లలో ప్రభుత్వ బడుల్లో కరెంటు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులతో పాటు.. 86 శాతం స్కూళ్లకు కంప్యూటర్లు అందించి దేశంలోనే అగ్రభాగంలో నిలిచిందని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణలో గురుకులాల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణతో విద్యా రంగానికి కేసీఆర్ ఎంత పెద్దపీట వేశారో చెప్పడానికి కేంద్ర ప్రభుత్వమిచ్చిన ఈ గణాంకాలే నిదర్శనమని అన్నారు. రాజకీయాల కోసం కేసీఆర్‌పై, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేసే వారికి నీతి ఆయోగ్ నివేదిక చెంపపెట్టు అని విమర్శించారు.

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమాచారం. తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపుర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006-09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్-2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# ప్రాణహితపై ప్రధానికి వివరించండి

(మొదటిపేజీ తరువాయి)



ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. నాటు పడవలపై నదీ ప్రవాహాన్ని మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, వికసిత్ భారత్ అని చెప్పుకునే కేంద్రం ఈ ప్రాజెక్టు విషయంలో పెద్ద మనసు చాటుకోవాలని కోరారు. బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఒక్క యూనిట్ కరెంటు కూడా ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీటిని తరలించే ఈ బృహత్తర కార్యాన్ని పూర్తి చేస్తామని, ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు మానుకుని సహకరించాలని మంత్రి జూపల్లి కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మూడు జిల్లాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని అన్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఎల్లుండి(మే 10) తెలంగాణకు వస్తున్న ప్రధాని మోదీ పెద్దమనసుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాగునీటి రంగంలో గ్రావిటీ ద్వారా నీటిని అందించే గొప్ప అవకాశాన్ని బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాలరాసిందని ఆయన విమర్శించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ, 2008 లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. డా. బీఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. రూ. 38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. 106 కిలోమీటర్ల కాలువ పనులకు గానూ ఇప్పటికే 71.5 కిలోమీటర్ల మేర భూసేకరణ పూర్తయ్యి, 46 కిలోమీటర్ల మేర పనులు కూడా జరిగాయి. అయితే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఆర్థిక భారం మోపిందని మండిపడ్డారు. గ్రావిటీ ద్వారా వెళ్లాల్సిన నీటిని పంపుల ద్వారా ఎత్తిపోయడం వల్ల అంచనా వ్యయం గణనీయంగా పెరిగిందని మంత్రి వివరించారు. దీనివల్ల రాష్ట్రంపై భారీగా ఆర్థిక భారం పడటమే కాకుండా, కరెంట్ బిల్లులు కూడా భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. నది తలాపునే ఉన్న సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, చెన్నూరు నియోజకవర్గాల రైతులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడంతో ప్రస్తుతం ఆ నీటిని వినియోగించుకునే అవకాశం కూడా లేకుండా పోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉందని జూపల్లి తెలిపారు. 150 మీటర్ల బరాజ్ నిర్మాణానికి అంగీకరించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతాం. దీనివల్ల మహారాష్ట్రలోని శివిని గ్రామానికి ఎలాంటి ముంపు సమస్య ఉండదు. భూములు నష్టపోయిన వారికి పరిహారం ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ ప్రాజెక్టు వల్ల రెండు రాష్ట్రాల్లోనూ భూగర్భ జలాలు పెరుగుతాయి. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాణహిత ప్రాజెక్ట్ మరుగున పడటానికి కారణం మాజీ సీఎం కేసీఆర్ అని మంత్రి వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రూ.లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. ప్రాణహిత ప్రాజెక్ట్ కూడా నిర్మిస్తామని ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా సహకరించాలని మంత్రి వివేక్ కోరారు.

# తమిళనాడు ఉత్కంఠకు తెర

- నేడు సిఎంగా విజయ్ ప్రమాణం
- మద్దతుల లేఖలతో గవర్నర్‌తో మరోమారు భేటీ
- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు గవర్నర్ అనుమతి
- 11 గంటలకు నెహ్రూ స్టేడియంలో ప్రమాణం
- కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీల మద్దతు లేఖలు సమర్పణ
- టివికె కూటమి బలం 120కి చేరిక..



**చెన్నై, మే 8 :** తమిళనాట ఉత్కంఠకు తెరపడింది. టివికె అధినేత విజయ్ నేడు సిఎంగా ప్రమాణం చేయబోతున్నారు. వివిధ పార్టీల మద్దతు లేఖలు గవర్నర్‌కు సమర్పించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి. విజయ్ రెండు చోట్ల గెలవడంతో టీవీకేకు 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలం ఉంది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరమైంది. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ టీవీకేకు మద్దతు ఇవ్వడంతో ఆ బలం 112కు చేరింది. ఈ క్రమంలో ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ, సీపీఎం సైతం బేషరుతుగా టీవీకేకు మద్దతివ్వాలని నిర్ణయం తీసుకున్నాయి. దీంతో మెజారిటీ అవసరమైన 118 మంది సభ్యుల బలం టీవీకే సంపాదించగలిగింది. దీనికితోడు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్న ఐయూఎంఎల్ కూడా టీవీకేకు మద్దతు ప్రకటించింది. దీంతో టీవీకేకు మద్దతిస్తున్న ఎమ్మెల్యేల బలం 120కి చేరుకుంది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం కొలువుదీరడానికి అడుగులు పడుతున్నా.. మిత్రపక్షాల షరతులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. అటు కాంగ్రెస్, ఇటు వామపక్షాలు వీసీకే తమ మద్దతుకు సంబంధించి కీలక ప్రకటనలు చేశాయి. విజయ్ ప్రభుత్వంలో భాగస్వామ్యంపై వామపక్షాలు తమ వైఖరిని స్పష్టం చేశాయి. టీవీకే ప్రభుత్వానికి తాము కేవలం బయటి నుంచే మద్దతు ఇస్తామని.. కేబినెట్‌లో చేరే ఉద్దేశం లేదని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. ప్రస్తుత రాజకీయ అనిశ్చితిని తొలగించి, ఒక సెక్యులర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్న ఉద్దేశంతోనే విజయ్‌కు మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఇక, టీవీకేకు ముందుగానే మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. విజయ్‌కు ఒక కీలకమైన షరతు విధించింది. భవిష్యత్తులో టీవీకే ఎట్టి పరిస్థితుల్లోనూ మతతత్వ పార్టీలతో చేతులు కలపకూడదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఈ షరతుకు లోబడి ఉంటేనే.. తమ 5 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని హైకమాండ్ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకమైన 2 స్థానాలు కలిగిన విదుతలై చిరుతైగల్ కట్చి అధినేత తోల్ తిరుమావళవన్ తనదైన వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. వచ్చే ఉపఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాన్ని తమకు కేటాయించాలని ఆయన షరతు పెట్టారు. తిరుమావళవన్ స్వయంగా తిరుచ్చి ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ స్థానం ఇస్తేనే టీవీకేకు మద్దతుపై తుది సంతకం చేసే అవకాశం ఉంది.

# పోలీస్ అధికారి భార్య హత్య

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనుజ గ్రౌండ్ ఫో÷-లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం ఆమె హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి తనుజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. నిందితులు బ్యాక్ గేట్ నుంచి ఇంట్లోకి ప్రవేశించారని.. ఘటన అనంతరం వెనుక నుంచి పారిపోయారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# నారాయణపూర్ జిల్లాలో మావోయిస్టుల డంప్ స్వాధీనం

సామగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. వీటిలో 315 బోర్ రైఫిళ్లు, 12 బోర్ రైఫిళ్లు, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, లైవ్ కాట్రిడ్జ్‌లు, భారీ పరిమాణంలో పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, ట్రిగ్గర్ మెకానిజమ్‌లు, వైర్లు, కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర సామగ్రి ఉన్నాయి. మావోయిస్టులు భారీ దాడికి పాల్పడేందుకు సన్నాహాలు చేస్తున్నారని, దీనికోసం అడవిలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను దాచిపెట్టారని భద్రతా దళాలు అనుమానిస్తున్నాయి. డంప్‌ను సకాలంలో కనుగొనడంతో మావోయిస్టుల కుట్రను బలగాలు భగ్నం చేశాయి.



# రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్‌ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు. అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహిళల భద్రతే లక్ష్యంగా బ్రాహ్మణకోట్కూరు గ్రామంలో అవగాహన




### ఎమ్మెల్యే గిత్త జయసూర్య, రూరల్ సీఐ టీ.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో

### శక్తి యాప్, సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు మొదలగు వాటిపై విస్తృత అవగాహన

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 9:**

మహిళలు చిన్నారుల భద్రత మరియు శక్తి యాప్ ప్రయోజనాలపై నంద్యాల జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీస్ ఆదేశాలమేరకు శనివారం బ్రాహ్మణకోట్కూరు సబ్ ఇన్స్పెక్టర్ నందికొట్కూరు ఎమ్మెల్యే నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం మరియు మహిళా సంఘం సభ్యులతో కలిసిబ్రాహ్మణకొట్కూరు గ్రామంలో మహిళల భద్రత, శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాలు ,సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, బాల్యవివాహాలు, కొత్త చట్టాలు మొదలగు వాటిపై ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో, మహిళల భద్రత మరియు రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'శక్తి యాప్' గురించి అవగాహన కల్పించాము; అలాగే, శక్తి యాప్ హెల్ప్‌లైన్ నంబర్ 7993485111 గురించి ప్రజలకు తెలియజేశాము. బాల్య వివాహాల గురించి కూడా అవగాహన కల్పించాము అని అన్నారు. పిల్లలపై జరిగే ఏవైనా నేరాలను 'చైల్డ్ హెల్ప్‌లైన్ 1098' కు తెలియజేయాలని ప్రజలకు సూచించాము అనిఅంతేకాకుండా, మహిళల రక్షణ కోసం రూపొందించిన వివిధ చట్టాల గురించి మరియు ఆ చట్టాల ద్వారా మహిళలకు లభించే ప్రయోజనాల గురించి వివరంగా వివరించాము. బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను కూడా వివరించాము, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 100 అనే అత్యవసర నంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించాము.అదనంగా, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాము; ఏదైనా సైబర్ మోసం జరిగినప్పుడు 'సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నంబర్ 1930' ను సంప్రదించాలని ప్రజలకు తెలియజేశాము అని అన్నారు. అనుమానాస్పద ఐ వి ర్ స్ కాల్స్, తెలియని లింకులు లేదా మోసపూరిత వాట్సాప్ సందేశాలను తెరవవద్దని వారిని హెచ్చరించాము; ఇటువంటి మార్గాల ద్వారా జరిగే ఆర్థిక మోసాల గురించి కూడా అవగాహన కల్పించాము.మరియు, 'వన్ స్టాప్ సెంటర్' (వన్ స్టాప్ సెంటర్ ) యొక్క ప్రాముఖ్యతను మరియు అది అందించే సేవలను వివరంగా వివరించాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ తమ మొబైల్ ఫోన్లలో 'శక్తి యాప్' ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని ప్రోత్సహించాము; అత్యవసర పరిస్థితుల్లో ఆ యాప్‌ను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలో వారికి అవగాహన కల్పించామని అన్నారు.



# ప్రధాని పర్యటన తరవాత రాజకీయ మార్పులు

### తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్, మే 8 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు తెలిపారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతు న్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్నీ దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్నీ కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో

# టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి

### ద్రవిడ పార్టీల కలయికపై సమాచారం లేదు

### డీఎంకే ఎంపీ కనిమొళి వెల్లడి



**చెన్నై, మే 8 :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు సాధించినా.. మెజార్టీ లేకపోవటంతో టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతోంది. దీన్ని డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు అవకాశంగా మలుచు కోవాలని చూస్తున్నాయి. ఇరు పార్టీల అగ్రనేతలు దశాబ్దాల వైరాన్ని మరిచి పొత్తులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించాలి. ప్రజల తీర్పే సర్వోన్న తమైనది. దానిని గౌరవించాలి. దురదృష్టవశాత్తు ఎవరికీ మెజారి టీ లేదు. నేను ఊహాగానాలకు సమాధానం ఇవ్వలేనని అన్నారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ.. టీవీకేకు మద్దతు ఇవ్వటం పై కనిమొళి స్పందించారు. మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంట ర్వ్యూలో కనిమొళి మాట్లాడుతూ.. కాంగ్రెస్-డీఎంకే చాలా ఎన్నికల్లో కలిసి పనిచేశాయని తెలిపారు. తాజా ఎన్నికల్లో కూడా కలిసి పోటీచేసి ఓటమి చవిచూశాయన్నారు. ప్రతి పార్టీకి తమకు ఏదైతే సరైనదని అనిపిస్తుందో అది చేసే హక్కు ఉంటుందన్నారు. ఇతరుల గురించి తాను చెప్పేది ఏమీ లేదని, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. అన్నాడీఎంకే పార్టీకి మద్దతు ఇవ్వడానికి డీఎంకే సిద్ధంగా ఉంది. మద్దతు కావాలంటే బీజేపీతో అన్నాడీఎంకే పొత్తును రద్దు చేసుకోవాలని డీఎంకే షరతు పెట్టింది. అంతేకా దు.. తమతో పాటు కలిసే చిన్న పార్టీలకు కూడా మంత్రి పదవు లు ఇవ్వాలని అంటోంది. ఇదిలావుంటే కాంగ్రెస్ తీరును డీఎంకే ఎమ్మెల్యే సమావేశం ఖండించింది. తేనాంపేటలోని అన్నా అరివాలయంలో డీఎంకే ఎమ్మెల్యే సమావేశం ఆ పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ అధ్యక్షతన గురువారం జరిగింది. శాసనసభ ఎన్నికల్లో డీఎంకే నాయకత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన కూటమి పార్టీలకు, ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. ఐదేళ్ల డీఎంకే హయాంలో తమిళనాడును పలు రంగాల్లో ముందంజలో నడిపించినందుకు స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తగిన నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఆయనకే అప్పగిస్తూ, కూటమికి ద్రోహం చేసి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని ఖండిస్తూ తీర్మానాలు చేశారు.

# రాయలసీమ కాదు.. రాయల్ సీమ

### రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ఎక్స్‌లో బాబు పోస్ట్




**అమరావతి, మే 8 :** ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబా బు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నె లూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బులెట్ బండి నడిపిన సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు. 'కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా.. ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం' అంటూ ఆనాటి జ్ఞాపకాలను చంద్రబాబు పంచుకున్నారు.



# యువత మత్తుకు దూరంగా ఉండాలి

### టాలెంట్ ఉంటేనే ఉద్యోగాలు వస్తాయి

### మెగా జాబ్‌మేళాలో మంత్రి సురేఖ

**హనుమకొండ, మే 8 :** యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారం గా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉ

# గవర్నెన్స్‌లో స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ ముఖ్యం

- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకోవడం సరికాదు
- సిఎస్ నుంచి మండలస్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్స్ వేగం పెంచాలి
- ఆన్‌లైన్ ఫైలింగ్ అన్నది పూర్తిగా అందుబాటులోకి రావాలి
- మాన్యువల్ ఫైలింగ్ విధానం తుడిచిపెట్టుకు పోవాలి
- టెక్నాలజీతో పోటీపడి ముందుకు సాగాలి
- రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు కీలక సూచనలు



**అమరావతి, మే 8 :** స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో ఫైళ్ల క్లియరెన్స్ అనేది అతి ముఖ్యమైన అంశమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎస్, సెక్రటరీలు, హెచ్‌వోడీలు మొదలుకొని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెంచాలని ఆదేశించారు. రు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. వాట్సాప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని సీఎం తెలిపారు. మాన్యువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సదస్సులో ఫైళ్లక్లియరెన్స్, అవేర్, డేటా లేక్ అంశాలపై సీఎం సమీక్షించారు. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయని సీఎం అన్నారు. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యమని వ్యాఖ్యానించారు. 24 గంటల్లోపు ఈ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పనితీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నామని వెల్లడించారు. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించాలని సూచించారు. జిల్లా స్థాయిలో హెచ్‌ఓడీలు తప్పనిసరిగా ఈ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలని ఆదేశించారు. ప్రజలకు సేవలందించే విషయంలో, మరింత మెరుగైన పాలనకు కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలన్నారు. క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడంపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలను సీఎం అభినందించారు. పెద్దమొత్తంలో ఫైళ్ల వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం అభినందనలు తెలిపారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చామని.. 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సాప్‌లో అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. డిసెంబర్ నాటికి అన్ని సేవలను వాట్సాప్‌లో అందించేలా చూడాలని ఆదేశించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలన్నారు. తుఫాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజ్‌లు పంపించాలని తెలిపారు. తుఫాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ, వార్డుల ద్వారా కూడా పంపించాలని అన్నారు. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి సారించాలని సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు. అవేర్ సహా వాట్సాప్ గవర్నెన్సు వినియోగంపై కలెక్టర్లకు సీఎం సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలన్నారు. ఆన్‌లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదని తెలిపారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందని సూచించారు. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సాప్ వినియోగాన్ని వివరించాలన్నారు. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయన్నారు. ఆన్‌లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుందని చెప్పుకొచ్చారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు చేశారు.



## పుతిన్ హత్యకు కుట్ర..

### భద్రత మరింత బలోపేతం

**రష్యా :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భద్రతా వలయం ఉంటుంది. దానిని దాటుకొని ఆయనపై హత్యాయత్నం జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో కొన్ని నెలల క్రితం నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని ప్రైవేటు నివాసం వద్ద పుతిన్‌పై ఉక్రెయిన్ హత్యాయత్నానికి పాల్పడినట్లు మాస్కో అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఆయనను హతమార్చడానికి కుట్ర పన్నుతున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదని తెలిపాయి. ఈ క్రమంలోనే రష్యా ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ పుతిన్ భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలుస్తోంది. ఇందులోభాగంగా ఆయన బహిరంగ పర్యటనలను గణనీయంగా తగ్గించుకున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి యుద్ధ ప్రయత్నాలను పర్యవేక్షిస్తూ పుతిన్ ఎక్కువ కాలం భూగర్భ బంకర్లలోనే ఉంటున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఆయన ఉంటున్న ప్రదేశంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న పరికరాలపై నిషేధం విధించినట్లు తెలిపాయి. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు ఎదుర్కోవడానికి ఎఫ్ఎస్ఓ ఏజెంట్లు భద్రతా తనిఖీలను విస్తరించారని, మాస్కో నది వెంబడి బలగాలను మోహరించారని పేర్కొన్నాయి. దేశంలోని పలువురు ఉన్నతాధికారుల రక్షణను కూడా పెంచినట్లు సమాచారం. కాగా రష్యా అధ్యక్షుడిని నేరుగా లక్ష్యంగా చేసుకొన్నట్లు వస్తున్న వార్తలను అమెరికా, ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్‌లు తోసిపుచ్చాయి. గతంలోనూ పుతిన్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయి.



## పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకొన్న 1,500 నౌకలు

**వాషింగ్టన్ :** ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ వల్ల పెద్ద సంఖ్యలో వాణిజ్య నౌకలు, ఆయిల్ ట్యాంకర్లు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయాయి. వీటిలో చాలావరకు నౌకలు, ట్యాంకర్లు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయి. దాదాపు 1,500 నౌకలు ఆగిపోయినట్లు యూఎన్ ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ చీఫ్ వెల్లడించారు. వాటిలో 20,000 మంది నావికులు ఉన్నట్లు తెలిపారు. రెండు నెలలకు పైగా వారు అందులోనే చిక్కుకుపోయారన్నారు. పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్ ప్రాంతాల్లో ఇప్పటివరకు 30 నౌకలపై దాడులు జరగ్గా.. 10 మంది సెయిలర్లు మరణించినట్లు పేర్కొన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే కొంతకాలం పాటు గల్ఫ్ దేశాలకు నౌకలను పంపకుండా ఉండాలని ఐఎంవో అధిపతి ప్రపంచ దేశాలకు సూచించారు. కాగా హర్మూజ్‌లో చిక్కుకుపోయిన నౌకలను సురక్షితంగా తరలించేందుకు చేపట్టిన నావికాదళ ఆపరేషన్‌ను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు సౌదీఅరేబియా ప్రభుత్వం నిరాకరించడంతోనే అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



## బద్దలైన అగ్నిపర్వతం..

### పలువురి మృతి

**ఇండోనేసియా :** ఇండోనేసియాలోని మలుకులో ఉన్న మౌంట్ డుకోనో అగ్నిపర్వతం శుక్రవారం బద్దలైంది. ఈ ఘటనలో 20 మంది పర్వతారోహకులు గల్లంతైనట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వారిలో ముగ్గురు మృతి చెందినట్లు పేర్కొన్నారు. అగ్నిపర్వతం విస్ఫోటనం చెందిన సమయంలో పలువురు విదేశీయులతో సహా 20 మంది పర్వతారోహకులు పర్వతంపై ఉన్నారన్నారు. వారిలో ఏడుగురిని సురక్షితంగా కిందకు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. విస్ఫోటనం కొనసాగుతున్నందున.. మృతదేహాలను పర్వతం నుంచి ఇంకా వెలికితీయలేదన్నారు. అగ్నిపర్వతం నుంచి దాదాపు 18 కి.మీ. ఎత్తుకు మందపాటి బూడిద ఎగసిపడి సమీప గ్రామాలను కప్పివేసిందని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. దీంతో సమీప గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌంట్ డుకోనో అగ్నిపర్వతం మార్చి 29 నుంచి క్రియాశీలకంగా ఉండడంతో ఎప్పుడైనా బద్దలయ్యే అవకాశం ఉందని ఇప్పటికే తాము హెచ్చరికలు జారీ చేసినట్లు జాతీయ విపత్తు నివారణ సంస్థ వెల్లడించింది. దీనిపై లెవెల్ 2 హెచ్చరికలు జారీ చేసినప్పటికీ.. వాటిని లెక్క చేయకుండా కొందరు పర్వతారోహకులు పర్వతం పైకి వెళ్లినట్లు బీఎన్‌పీబీ తెలిపింది.

## కొవిడ్ కంటే భిన్నంగా హంటా వైరస్ : డబ్ల్యూహెచ్ఓ

**న్యూఢిల్లీ :** క్రూజ్ నౌక ఎంవీ హోండియస్‌లో 'హంటా వైరస్' వల్ల మరణాలు చోటుచేసుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తిస్తోంది. దీంతో ఇది కొవిడ్‌లా వ్యాపిస్తోందా.. మళ్లీ లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయా అని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిపై క్లారిటీ ఇచ్చింది. ఇది కొవిడ్ కాదని, ఇన్‌ఫ్లుయెంజా కూడా కాదని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ మరియా వాన్ కర్ఖోవ్ స్పష్టం చేశారు. ఇది చాలా భిన్నంగా వ్యాపిస్తుందన్నారు. ప్రస్తుతం ఆ నౌకలో వైరస్ లక్షణాలున్న ప్రయాణికులు గానీ, సిబ్బంది గానీ ఎవరూ లేరని మరియా పేర్కొన్నారు. ఆండిస్ వైరస్ ప్రధానంగా సన్నిహిత సంబంధాలు ఉన్నవారికి మాత్రమే వ్యాపించిందన్నారు. ఇది కరోనా వైరస్ కాదని.. చాలాకాలంగా ఉన్న ఓ విభిన్నమైన వైరస్ అని ఆమె తెలిపారు. ఒక నౌకలో పరిమిత ప్రదేశంలోనే దీన్ని గుర్తించామన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2018-2019 సమయంలో అర్జెంటీనాలో కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని సంస్థలోని మరో డైరెక్టర్ అబ్దీ రెహమాన్ మహమ్మద్ పేర్కొన్నారు. వైరస్ లక్షణాలున్న ఒక వ్యక్తి సామూహిక కార్యక్రమంలో పాల్గొనడంతో.. అక్కడ అది వ్యాపించిందన్నారు. ఇక, ఇది తీవ్రమైన ఘటనే అయినప్పటికీ.. ప్రజారోగ్యంపై దీని ప్రభావం తక్కువగానే ఉందని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అథనమ్ గెబ్రెయేసస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎనిమిది కేసులు వెలుగులోకి రాగా, వారిలో ముగ్గురు మరణించినట్లు తెలిపారు. దీనికి సంబంధించి కొత్త కేసులు నమోదయ్యే అవకాశం కూడా ఉందని ఆయన హెచ్చరించారు. నమూనాలు తీసుకోకపోవడం, లక్షణాలు ఇతర ఇన్‌ఫెక్షన్‌లను పోలి ఉండటంతో.. మొదటి మరణం హంటా వైరస్ కారణంగా జరిగిందని గుర్తించలేదన్నారు.




### మాస్కులు లేకుండా.. కలిసి భోజనం చేసి..

ఎంవీ హోండియస్ క్రూయిజ్ నౌకలో తుర్కియేకు చెందిన ఒక ట్రావెల్ వ్లాగర్ రూహీ సెనెట్ ప్రయాణించారు. హంటా వైరస్ వ్యాప్తికి సంబంధించిన పలు విషయాలను ఆయన తన వ్లాగ్‌లో పంచుకున్నారు. ఏప్రిల్ 12న నౌకలో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మరణించారని కెప్టెన్ వెల్లడించినట్లు తెలిపారు. అయితే, అది సహజమరణంగా అందరూ భావించారన్నారు. ఈ క్రమంలో మిగిలిన ప్రయాణికులు ఎవరూ మాస్కులు ధరించకుండా, క్వారంటైన్ పాటించకుండా కలిసి భోజనం చేయడం, సామూహిక కార్యక్రమాలకు హాజరవడం చేశారన్నారు. దీంతో వైరస్ వ్యాపించిందన్నారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో తాను క్వారంటైన్‌లోకి వెళ్లిపోయానని, తన క్యాబిన్‌లో ఒంటరిగా భోజనం చేస్తూ ఉండిపోయానని వెల్లడించారు. కాగా.. ఏప్రిల్ 24న తాను క్రూజ్ నౌక నుంచి దిగిపోయినట్లు పేర్కొన్నారు.

## భారత్‌కు తక్షణ ముప్పు లేదు

### నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ డైరెక్టర్ నవీన్ కుమార్



**న్యూఢిల్లీ :** క్రూజ్ నౌక ఎంవీ హిండియస్‌లో హంటా వైరస్ వ్యాప్తి కలవరపాటుకు గురిచేస్తోంది. ముఖ్యంగా నౌకా సిబ్బందిలో ఇద్దరు భారతీయులు ఉండటం, వారికి ఈ వైరస్ సోకినట్లు వార్తలు రావడం మరింత ఆందోళనకు కారణమవుతోంది. ఈ పరిణామాలపై నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ డైరెక్టర్ నవీన్ కుమార్ స్పందించారు. ఈ వైరస్ కేసులు అక్కడక్కడ కనిపిస్తున్నాయని, వైరస్‌తో భారత్‌కు తక్షణ ముప్పు ఏమీ లేదన్నారు. ప్రస్తుతానికి సామూహిక వ్యాప్తికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవన్నారు. "ఈ వైరస్ మానవుల నుంచి మానవులకు సంక్రమించడం చాలా అరుదు. ఆసియా, ఐరోపా దేశాల్లో వెలుగు చూసే ఈ వైరస్ మానవుల మధ్య సోకదు. ఆండెస్ వైరస్ వంటి కొన్ని దక్షిణ అమెరికా జాతుల్లో మాత్రమే ఇలా వ్యాప్తిచెందినట్లు రికార్డులున్నాయి" అని ఎన్ఐవీ డైరెక్టర్ వెల్లడించారు.

### ఆ ప్రాంతాలకు వెళ్లొద్దు..


ఇది కొవిడ్, ఇన్‌ఫ్లుయెంజా వైరస్ కాదని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. తొలుత ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయని, వైరస్ సోకిన ఒకటి నుంచి ఐదు వారాల్లో లక్షణాలు బయటపడతాయన్నారు. దేశంలో ఇటువంటి అనుమానిత వైరస్ కేసులను గుర్తించడానికి అవసరమైన ల్యాబ్‌లు ఉన్నాయన్నారు. నౌకలు, గిడ్డంగులు, స్టోరేజీ కేంద్రాలు, గాలి ప్రసరణ సరిగాలేని ప్రదేశాల్లో పనిచేసే వ్యక్తులు పరిశుభ్రత పాటించాలని, ఎలుకలు ఉన్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని ఎన్ఐవీ డైరెక్టర్ సూచించారు. ఇది తీవ్ర పరిణామమే అయినప్పటికీ.. దీని వల్ల ప్రజారోగ్య ముప్పు తక్కువగానే ఉన్నట్లు అంచనా వేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనోమ్ ఘెబ్రెయేసస్ పేర్కొన్నారు. అయితే, వైరస్ పొదిగే కాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి మరియా వాన్ మాట్లాడుతూ.. ఈ వైరస్ భిన్నంగా వ్యాప్తి చెందుతోందని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.



## ఆ 40 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి

### హర్మూజ్‌పై ఇరాన్ నిబంధనలు

**ఇరాన్ :** హర్మూజ్ జలసంధిలో ఇరాన్ తన సొంత నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మొత్తం వ్యవహారాలను చూసేందుకు పర్షియన్ గల్ఫ్ స్ట్రేట్ అథారిటీని ఏర్పాటుచేసింది. ఇక్కడినుంచి పయనించే నౌకలు కచ్చితంగా 40 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిందేనని ఇరాన్ డిమాండ్ చేస్తోందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. సరకు వివరాలు, యాజమాన్యం, సిబ్బంది జాతీయత వంటి ప్రశ్నలు అడుగుతోంది. ఈ కొత్త నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే.. డ్రోన్, క్షిపణి దాడుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆ నౌకలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించింది. ఫిబ్రవరి 28న ఘర్షణలు ప్రారంభమైన తర్వాత నుంచి హర్మూజ్‌కు కొత్త నిబంధనలు తీసుకొస్తామని ఇరాన్ హెచ్చరిస్తోంది. అన్నట్టుగానే పీజీఎస్ఏ ఏర్పాటుచేయడాన్ని టెహ్రాన్ తీసుకున్న ప్రధాన చర్య అని విశ్లేషణలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటివరకు అంతర్జాతీయ రవాణామార్గ నియమాల ఆధారంగా హర్మూజ్ జలసంధిలో రాకపోకలు నడిచేవి. ఇరాన్ నిబంధనల ప్రకారం.. నౌకలకు సంబంధించిన గుర్తింపు నంబర్లు, వాటి మునుపటి పేర్లు వంటి వివరాలను పీజీఎస్ఏకు మెయిల్ చేయాల్సిఉంది. ఈ పర్యవేక్షణతో పాటు భారీగా టోల్ ఫీజ్‌ను విధించడం ప్రారంభించిందని కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. నౌకల సురక్షిత ప్రయాణానికి రూ.18 కోట్ల వరకు వసూలుచేస్తున్నట్లు తెలుస్తోంది. హర్మూజ్‌లో ఉద్రికత్తలు అంతర్జాతీయ ఇంధన సంక్షోభానికి దారితీస్తున్నాయి. ఈ యుద్ధం ప్రారంభం కావడానికి ముందు జలసంధి మీదుగా రోజుకు 120 నౌకలు వెళ్లేవి. మే నెలలో ఆ సంఖ్య 40కి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది.



## ఢిల్లీ, హరియాణాల్లో భారీ ఉగ్ర దాడులకు కుట్ర

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ, హరియాణాల్లో భారీ ఉగ్రదాడులకు పాల్పడేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నింది. తన లక్ష్యాల జాబితాలో ఢిల్లీ-సోనిపట్ హైవేపై పాపులర్ దాబా, హరియాణాలోని మిలిటరీ క్యాంప్, ఢిల్లీలోని ఓ ప్రముఖ ఆలయం ఉన్నట్లు తెలిసింది. షహజాద్ భట్ మాడ్యూల్‌తో సంబంధం ఉన్న ఆపరేటివ్‌ల ద్వారా ఈ దాడులు జరిపేందుకు ప్లాన్ చేసింది. ఇప్పటికే ఈ గ్యాంగ్‌లో 9 మంది అరెస్టయ్యారు. ఢిల్లీ పోలీసు విభాగంలోని స్పెషల్ సెల్ అధికారులు వీరిని విచారించగా.. ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో ఒకరు ఢిల్లీలోని ఒక ప్రముఖ ఆలయం వద్ద రెక్కీ నిర్వహించారని, అక్కడి ఫొటోలను సోషల్ మీడియా వేదికల ద్వారా పాక్‌కు చెందిన హ్యాండ్లర్లకు పంపినట్లు గుర్తించారు. ఆలయం వద్ద మోహరించిన సిబ్బంది లక్ష్యంగా కాల్పులు జరిపి, భయాందోళనలు సృష్టించాలని ప్రణాళిక రచించినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

- కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా
- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు



**కొడంగల్, మే 8 :** దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహరాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ నియోజకవర్గానికి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కలేదని, ఇప్పుడు కొడంగల్ ఎమ్మెల్యేనైన తనకు సీఎం పదవి దక్కిందన్నారు. కొడంగల్ నుంచే దౌల్తాబాద్, కోస్గి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. కృష్ణ- వికారాబాద్ రైల్వేలైన్ త్వరలో పూర్తవుతుందని స్పష్టం చేశారు. రేకులపాడు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలను ఆరు నెలల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని అన్నారు. 20 ఎకరాల్లో లగచర్ల వద్ద విద్యాహబ్‌గా మార్చుతున్నామని సీఎం ఉద్ఘాటించారు. ఇక్కడ అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో ఉండాలని.. ఆ తర్వాత అందరం కలిసి పనిచేయాలని సూచించారు. 2034 వరకు గుంపులు, గ్రూపులు పక్కన పెట్టాలని.. అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకుంది

- తెలంగాణ మాత్రం నెత్తిన పెట్టుకుంది
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, మే 8 :** దేశమంతా కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ దరిద్రాన్ని నెత్తిపై రుద్దుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు ఆగమవుతున్నారని అన్నారు. రెండున్నరేళ్లలో నోటిఫికేషన్లు లేవని తెలిపారు. మేమేం తప్పు చేశామని అరెస్టు చేస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌కు కంటిలో నలుసులా తయారయ్యామని అరెస్టు చేస్తారా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలేవి? రైతు డిక్లరేషన్ సంగతి ఏమైందని నిలదీశారు. బీఆర్ఎస్ ఆందోళనతో కాంగ్రెస్ ఆగమైతుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం బావుసింగ్ భూక్య తండాలో శుక్రవారం జరిగిన జగదాంబ మాత సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో మాదిరిగా వీర్నపల్లిలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేస్తామని కేటీఆర్ తెలిపారు. మన ప్రభుత్వం లేకున్నా గ్రామాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మనకు మళ్లీ మంచిరోజులు తిరిగి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది.. రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్‌ది దండుపాళ్యం ముఠా అని విమర్శించారు. మేడారం అభివృద్ధి పనుల్లో వాటాల కోసం మంత్రులు కొట్లాడుకున్నారని గుర్తుచేశారు. ఏ ఊరికి వెళ్లినా మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఒక్క ఓటు తప్పునకు ఐదేళ్ల శిక్ష తప్పదని.. ఓపిక పట్టాలని సూచించారు. ఇవాళ ఏవారం.. రేపు ఏవారం తప్ప బీజేపీ వాళ్లకు ఏమీ తెలియదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బండి సంజయ్ కాదు.. తొండి సంజయ్ అని విమర్శించారు. బండి సంజయ్ ఎక్కడైనా ఒక బడి, ఒక గుడి కట్టించారా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో యాదాద్రిని అద్భుతంగా నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భూముల విలువ పడిపోయిందని అన్నారు.

## కేరళం సిఎం రేసులో కేసీ వేణుగోపాల్

**పార్టీ అధ్యక్షుడికి పరిశీలకుల నివేదిక**

**న్యూఢిల్లీ, మే 8 :** కేరళంలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. ఈ రేసులో లోక్‌సభ ఎంపీ కేసీ వేణుగోపాల్ ముందున్నారని తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్‌లు తమ నివేదికను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సమర్పించినట్టు పార్టీ వర్గాలు శుక్రవారంనాడు తెలిపాయి. పార్టీకి ఎన్నికైన ఎమ్మెల్యేలు, కూటమి భాగస్వాములు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీ తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. సీఎం అభ్యర్థుల రేసులో కేసీ వేణుగోపాల్‌తో పాటు గత అసెంబ్లీలో విపక్ష నేత వీడి సతీశన్, వెటన్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల పోటీ పడ్డారు. అయితే పార్టీ అధిష్టానానికి అత్యంత విశ్వసనీయుడిగా పేరున్న 63 ఏళ్ల కేసీ వేణుగోపాల్ ముందు వరుసలో ఉన్నట్టు చెబుతున్నారు. ఆయనను తదుపరి సీఎంగా అధిష్టానం ప్రకటిస్తే ఎంపీ స్థానానికి ఆయన రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాగా, కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే వేణుగోపాల్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. యూడీఎఫ్ విజయానికి నిజమైన వ్యూహకర్త ఆయనేనని, ఆయనను నాయకన్, హీరో అని చిత్రీకరిస్తూ పార్టీ కార్యాలయం వెలుపల పోస్టర్లు కూడా వెలిసాయి.

## మూసీ నిర్వాసితులకు డిప్యూటీ సీఎం భరోసా

- మధుపార్క్ రిడ్జ్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రుల భేటీ
- మూసీ నది పునర్జీవనానికి సహకరించాలని వినతి

**హైదరాబాద్, మే 8 :** మూసీ పునర్జీవన ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులయ్యే వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా తగిన సాయం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజా భవన్‌లో మూసీ పునర్జీవన క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులను మధుపార్క్ రిడ్జ్ (బి-బ్లాక్) రెసిడెన్షియల్ అసోసియేషన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు తమ వినతులను మంత్రులకు సమర్పించారు. నిర్వాసితులు వ్యక్తం చేసిన సందేహాలు, అపోహలను మంత్రులు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ మధుపార్క్ రిడ్జ్ బి-బ్లాక్ నివాసితులందరి విషయంలో ప్రభుత్వం అత్యంత సానుకూల దృక్పథంతో ఉందన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని, వారికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నగరవాసులకు స్వచ్ఛమైన గాలి, నీరు, పచ్చదనం అందించేందుకు చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని వారిని డిప్యూటి సీఎం కోరారు. ప్రభుత్వ హామీ పట్ల అసోసియేషన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. మూసీ పునర్జీవనానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మధుపార్క్ రిడ్జ్ అసోసియేషన్ అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ జి.వి. శేఖర్, సభ్యులు సత్యనారాయణ, గౌతమ్ రాయ్, రేణుధల్, నబీ సాహేబ్, సాహిల్ ఖాన్ పాల్గొన్నారు. ప్రభుత్వ పక్షాన మూసీ ప్రాజెక్ట్ ఎండి ఈ.వి. నర్సింహారెడ్డి, జాయింట్ ఎండి గౌతమి, అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి హాజరయ్యారు.

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

- పాత ఆటోలను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మారుస్తాం
- సర్ కుట్రలను మనమంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి
- హజ్ యాత్రికుల బస్సులకు సిఎం రేవంత్ పచ్చజెండా



**హైదరాబాద్, మే 8 :** తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు. గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. అమెరికా కంటే జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ అవకాశాలను మన యువత అందుకోవాలనే ఉద్దేశంతోనే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వేలాది మంది మైనారిటీ సోదరులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న పాత ఆటోలన్నింటికీ ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి, వాటిని ఎలక్ట్రిక్ ఆటోలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇంధన ఖర్చులు తగ్గి, ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' మాకు హిందూ, ముస్లిం అనే భేదాలు లేవు. అందరూ భాయీ-భాయీగా ఉండాలన్నదే మా ఆకాంక్ష. అయితే, 'సర్ ' పేరుతో కొందరు తెలంగాణలో ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లు మన దగ్గర జరగనివ్వకూడదు. ఈ కుట్రలను ప్రజలందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలి. సంక్షేమం, అభివృద్ధిలో మైనారిటీల వాటాను పక్కాగా అమలు చేస్తూ.. తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతా' అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని అధికారులను ఆదేశించారు. గంగా-జమునా తెహజీబ్ ప్రతిబింబించేలా రాష్ట్ర సంస్కృతిని చాటిచెప్పాలని సీఎం స్పష్టం చేశారు. మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మైనారిటీ పాఠశాలల్లో సైతం ఏఐ ఆధారిత బోధనను ప్రవేశపెట్టాలని, తద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. గ్రూప్స్ పరీక్షల్లో విజయం సాధించిన మైనారిటీ అభ్యర్థులకు మైనారిటీ సంక్షేమ శాఖలోనే కీలక బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. అలాగే, చదువులో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, షబ్బీర్ అలీ,ఎంపిలు అసలదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటితో డిజిపి భేటీ

**హైదరాబాద్, మే 8 :** రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తెలంగాణ రాష్ట్ర డిజీపీ సి.వి. ఆనంద్ శుక్రవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. మంత్రి కూడా శాలువా కప్పి సి.వి. ఆనంద్‌ని అభినందించారు. పోలీసింగ్‌లో రాష్ట్రం ఉన్నత శిఖరాలను చేరుకునేలా కృషి చేయాలని మంత్రి శ్రీనివాసరెడ్డి అభిలషించారు.

## కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

- ఎమ్మెల్యే నవీన్‌యాదవ్‌తో కలసి పర్యటన
- ముంపు ప్రాంతాలను గుర్తించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, మే 8 :** రాజధానిలో వర్షాకాలం వచ్చిందంటే రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అసలే ట్రాఫిక్, ఉప్పొంగే డ్రైనేజీలు.. తెరుచుకుని ఉండే మ్యాన్ హోల్స్ వెరసి వాహనదారులకు నరకప్రాయంగా ఉంటుంది. ఇక కృష్ణానగర్ నగర్ గురించి ఎంత చెప్పినా తక్కువే... చిన్నపాటి వర్షానికే రోడ్ల మీద డ్రైనేజీ ఉప్పొంగి ప్రవహిస్తూ వరదను తలపిస్తుంటుంది. ఈ క్రమంలో కృష్ణానగర్ వరద సమస్యపై హైడ్రా ఫోకస్ పెట్టింది. కృష్ణానగర్ వరద సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. కృష్ణానగర్‌లో కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరం చేసింది హైడ్రా. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌తో కలిసి పనులను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల వరద కాలువను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అధికారులు. నాలాల్లో డీసిల్టింగ్ పనుల్లో జీహెచ్ఎంసీతో కలిసి హైడ్రా భాగస్వామ్యం వహిస్తోంది. ఎగువ ప్రాంతాలైన జూబ్లీహిల్స్, వెంకటగిరి నుంచి వచ్చే మట్టి కారణంగా సమస్య తీవ్రత పెరుగుతోందని అంటున్నారు అధికారులు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు చర్యలు చేపట్టామని అన్నారు. కృష్ణానగర్ వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యామ్నాయ వరద కాలువ నిర్మాణంపై ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని..8 నుంచి 9 అడుగుల లోతున్న కాలువల్లో 6 నుంచి 7 అడుగుల మేర పూడిక పేరుకుపోయిందని తెలిపారు అధికారులు. అవసరమైతే స్లాబులు తొలగించి పూర్తి స్థాయిలో పూడిక తొలగిస్తామని స్పష్టం చేశారు కమిషనర్ రంగనాథ్. నాలాపై నిర్మించిన ఒకటి రెండు ఇళ్లను గుర్తించామని... తప్పనిసరి పరిస్థితి వస్తేనే తొలగింపు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇళ్ల ఖాళీ చేయించటానికి ముందు నోటీసులు, తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు కమిషనర్ రంగనాథ్. 2021 తర్వాత పూర్తి స్థాయిలో పూడిక తీత పనులు జరగలేదని అంటున్నారు స్థానికులు. గతేడాది వర్షాకాలంలో హైడ్రా మెట్ టీమ్స్ కొంత మేర పూడిక తొలగించారని.. ఈసారి వేసవిలోనే పనులు ప్రారంభించి వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు కమిషనర్. స్లాబులు తొలగించిన ప్రాంతాల్లో బలమైన గ్రిల్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు కమిషనర్ రంగనాథ్.

## కేంద్రం నిధులతోనే తెలంగాణ బండి నడుస్తోంది

- మోడీ సభను ప్రజలు విజయవంతం చేయాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 8 :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి మోదీ ప్రభుత్వం రూ. వేల కోట్ల నిధులు ఇస్తుందని కేంద్రం హోం శాఖ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆ నిధులతోనే తెలంగాణ అంతో ఇంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కేంద్రం నిధులు ఇవ్వకుంటే తెలంగాణ అభివృద్ధి చెందే అవకాశమే లేదన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోఆయన మీడియాతో మాట్లాడారు. దేశ రాజధాని నుంచి తాము నిధులు తెస్తుంటే.. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ సొమ్మును ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు పంపుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని నడుపుకోవడానికి తెలంగాణ సొమ్మును వినియోగిస్తున్నారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం కోసం మోదీ హైదరాబాద్ వస్తున్నారని వివరించారు. తమ నినాదం జై శ్రీరాం... జై తెలంగాణతోపాటు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే అని స్పష్టం చేశారు. జై శ్రీరాం.. జై తెలంగాణ నినాదాలతో పరేడ్ బహిరంగ సభ దద్దరిల్లుతుందని చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాదిరిగా తనకు దోచుకోవడం తెలియదన్నారు. మే10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా జరిగే ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## కొడంగల్‌పైనే కాదు.. రాష్ట్రంపై శ్రద్ధ పెట్టాలి

- బిఆర్ఎస్ ప్రాజెక్టులతో డబ్బులు వృథా చేసింది
- ఎక్కడా కాల్వలు నిర్మించి నీళ్లు పారించలేదు
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు




**హైదరాబాద్, మే 8 :** రిజర్వాయర్ల పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేసినా రైతులకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వలేకపోయారని టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. రిజర్వాయర్లు నిర్మించడం మాత్రమే సరిపోదని, నీళ్లు పొలాల వరకు చేరాలంటే కాలువలు కూడా నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులకు ఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు. టీఆర్ఎస్ నిర్వహించిన సభలో ఎమ్మెల్సీ కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఆ ప్రాంతానికి తగిన న్యాయం జరగలేదని ఆరోపించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్‌కు 12 సీట్లు ఇచ్చినా అభివృద్ధి పనులు కనిపించలేదని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు. అలాగే జనగణనలో కులగణన నిర్వహించాలని, రాష్ట్రం పంపిన బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని కోరారు. కృష్ణా నది తెలంగాణలో ప్రవహిస్తున్నప్పటికీ ఆ నీళ్లు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తున్నాయని ఆమె వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ అభివృద్ధిపైనే కాకుండా రాష్ట్రం మొత్తం అభివృద్ధి బాధ్యత తీసుకోవాలని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకే తెలంగాణ రక్షణ సేన ఏర్పడిందని పేర్కొన్న కవిత.. త్వరలో మరో నీటి ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఆ ఉద్యమానికి లక్ష్మీదేవిపల్లి వేదిక కావడం గర్వంగా ఉందని చెప్పారు. ప్రజలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# 20% ఉద్యోగులకు 'క్లౌడ్‌ఫ్లేర్' లేఆఫ్‌లు




ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'క్లౌడ్‌ఫ్లేర్' తమ లేఆఫ్‌లను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ సిబ్బందిని 20శాతం మేర తగ్గించుకుంటున్నట్లు వెల్లడించింది. కంపెనీలో ఏఐ వినియోగం భారీగా పెరగడం వల్లే ఈ తొలగింపుల ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈమేరకు ఉద్యోగులకు ఇంటర్నల్ మెమో పంపింది. దాదాపు 1100 మందికి పైగా ఉద్యోగులను క్లౌడ్‌ఫ్లేర్' తొలగించనుంది. "గత మూడు నెలల్లో కంపెనీ ఏఐ వినియోగం 600 శాతానికి పైగా పెరిగింది. ఇంజినీరింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్, మార్కెటింగ్ విభాగాల్లో నిత్యం వేల సంఖ్యలో ఏఐ ఏజెంట్లను వినియోగిస్తున్నాం. ఏఐ సామర్థ్యాన్ని మరింత అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతోనే కంపెనీ ఈ పునర్ వ్యవస్థీకరణ చర్యలు చేపట్టింది. అంతేగానీ, ఉద్యోగుల పనితీరుతో దీనికి ఎలాంటి సంబంధం లేదు" అని క్లౌడ్‌ఫ్లేర్ తమ మెమోలో పేర్కొంది. లేఆఫ్‌లకు గురైన ఉద్యోగులకు పరిహార ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కాగా.. క్లౌడ్‌ఫ్లేర్ గురువారమే తన తొలి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఇందులో వాల్‌స్ట్రీట్ అంచనాలను మించి కంపెనీ రాణించింది. అయితే, కొన్ని గంటలకే ఈ లేఆఫ్‌ల వార్తలు బయటకు రావడంతో.. కంపెనీ షేర్లు భారీగా పడిపోయాయి. ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే క్లౌడ్‌ఫ్లేర్ షేరు ధర దాదాపు 14శాతం కుంగడం గమనార్హం.






## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

**ముంబాయి :** దేశీయ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు భగ్గుమనడంతో మన సూచీలు నష్టాల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు అందుకు దోహదం చేశాయి. ఉదయం సెన్సెక్స్ 77,631 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఒక దశలో సూచీలు స్వల్పంగా లాభపడినా.. తర్వాత వెంటనే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 516 పాయింట్ల నష్టంతో 77,328 వద్ద ముగిసింది. నిఫ్టీ 150 పాయింట్లు కోల్పోయి, 24,176 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 94.47 వద్ద ఉంది. నిఫ్టీ సూచీలో టైటాన్ కంపెనీ, అపోలో హాస్పిటల్, ఏషియన్ పెయింట్స్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, అదానీ పోర్ట్స్ షేర్లు రాణించగా.. ఎస్‌బీఐ, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ నష్టాల్లో కదలాడాయి.




## 150 ఎయిర్‌బస్ విమానాల కోసం ఎయిరేషియా భారీ ఆర్డర్

చౌక ధరల విమానయాన సంస్థ ఎయిరేషియా, ఎయిర్‌బస్ ఏ220-300 మోడల్ విమానాలు 150 సమీకరించేందుకు ఆర్డర్ ఇచ్చింది. ఈ లావాదేవీ విలువ 19 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.79 లక్షల కోట్లు). ఏ220 విమానాల కోసం ఒక సంస్థ ఇచ్చిన అతిపెద్ద ఆర్డరు ఇదే. కెనడాలోని క్యూబెక్, మిరాబెల్‌లో ఉన్న ఎయిర్‌బస్ ఫ్యాక్టరీలో గురువారం ఈ ఒప్పందాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కెనడా ప్రధాని మార్క్ కార్నీ పాల్గొన్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పెరుగుతున్న ఇంధన ధరలు, నిర్వహణ వ్యయాలను తట్టుకోవడానికి.. విమాన ఇంధనాన్ని సమర్థంగా వినియోగించుకునే ఏ220 విమానాలు కొనుగోలు చేయాలని ఎయిరేషియా నిర్ణయించింది. ఈ విమానాలు తక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేస్తాయి. 160 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ విమానాలను, తక్కువ మంది ప్రయాణికులతో కూడా లాభదాయకంగా నడపొచ్చు. చిన్న నగరాలు, సెకండరీ హబ్‌లకు విమాన సేవలు ప్రారంభించడానికి వీలుపడుతుందని సంస్థ పేర్కొంది. భవిష్యత్తులో ఈ ఆర్డరును 300 విమానాల వరకు పెంచుకునే సౌలభ్యం ఎయిరేషియాకు ఉంది. ఈ విమానాల డెలివరీ 2028 నుంచి ప్రారంభమవుతుంది. ఆగ్నేయాసియా, ఆసియా-పసిఫిక్ ప్రాంతాల్లోని గమ్యస్థానాలకు ఏ220 విమానాలను ఎయిరేషియా నడపనుంది. మధ్యస్థ దూర మార్గాలకు ఏ320, ఏ321 విమానాలను, ఐరోపా, ఆస్ట్రేలియా, ఉత్తర అమెరికా వంటి సుదూర మార్గాలకు ఏ330 విమానాలను కేటాయించే అవకాశం ఉందని ఎయిరేషియా సహవ్యవస్థాపకుడు, సలహాదారు టోనీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. ఈ భారీ ఆర్డరుతో ఎయిర్‌బస్ ఏ220 విమానాల మొత్తం ఆర్డర్ల సంఖ్య 1,000 మార్కును దాటింది. 2026 మార్చి వరకు చూస్తే, 25 విమానయాన సంస్థలకు 501 ఏ220 విమానాలను ఎయిర్‌బస్ అందించింది.




# అలెన్ సెంచరీ..

## కోల్‌కతా నైట్‌రైడర్స్ ఘన విజయం

దిల్లీ: ఐపీఎల్ 2026లో భాగంగా అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా దిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన దిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ 14.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. కోల్‌కతా బ్యాటర్లలో ఫిన్ అలెన్ (100; 47 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్స్‌లు) అజేయ సెంచరీతో అలరించాడు. కామెరూన్ గ్రీన్ (33) నాటౌట్‌గా నిలిచాడు. అజింక్య రహానే (13), అంగ్‌క్రిష్ రఘువంశీ (1) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. దిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో అక్షర్ పటేల్ ఒక వికెట్ తీసుకున్నాడు. అంతకు ముందు దిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్‌లో పాథుమ్ నిశాంక (50; 29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ చేశాడు. అశుతోశ్ శర్మ (39), కేఎల్ రాహుల్ (23) ఫర్వాలేదనిపించారు. వీరితో పాటు అక్షర్ పటేల్ (11) మినహా మిగతా వారు రెండంకెల స్కోర్‌ను చేయలేకపోయారు. నితీశ్ రాణా (8), సమీర్ రిజ్వీ (3), ట్రిస్టన్ స్టబ్స్ (2), మిచెల్ స్టార్క్ (0) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. విప్రజ్ నిగమ్ (3), లుంగి ఎంగిడి (1) నాటౌట్‌గా నిలిచారు. కోల్‌కతా బౌలర్లలో కార్తిక్ త్యాగి, అనుకుల్ రాయ్ చెరో 2, వైభవ్ అరోరా, సునీల్ నరైన్, కామెరూన్ గ్రీన్ తలో వికెట్ తీసుకున్నారు.

## సోషల్ మీడియాలో వ్లాగింగ్ వద్దు..

### అర్ష్‌దీప్‌ను ఆదేశించిన బీసీసీఐ



టీమ్ఇండియా పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ తన ఆటతో ఎంత ఫేమస్ అయ్యాడో సోషల్ మీడియా ద్వారా అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదించాడు. తీరిక సమయాల్లో తోటి ఆటగాళ్లతో రీల్స్, వ్లాగ్స్ చేస్తూ వాటిని సామాజిక మాధ్యమాల్లో అభిమానులతో పంచుకుంటుంటాడు. అతను చేసే రీల్స్‌కు నెటిజన్లలో మంచి ఆదరణ ఉంది. ఈ క్రమంలో ఇటీవల అతను చేసే చేసిన ఓ వ్లాగ్ వివాదానికి దారి తీసింది. పంజాబ్ కింగ్స్ జట్టు అహ్మదాబాద్ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ చిత్రీకరించిన ఒక వ్లాగ్‌లో చాహల్ వేపింగ్ పరికరాన్ని వాడుతున్నట్లుగా రెండు చేతులు నోటి దగ్గర పెట్టుకున్నాడు. తర్వాత చేతులు దూరంగా తీసేటప్పుడు నోటికి సమీపంగా పొగ వచ్చింది. నిజానికి అతడు వేపింగ్ చేయలేదు. సరదాగా చేసిన పనిలో భాగంగా స్ప్రేను కొట్టడంతో అది పొగలా కనిపించింది. అతడు వేపింగ్ చేశాడా అన్నట్టుగా ఉన్న ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ దిద్దుబాటు చర్యలకు దిగింది. టోర్నమెంట్ ముగిసేంత వరకు వ్లాగింగ్‌కు దూరంగా ఉండాలని అర్ష్‌దీప్‌ను బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. దిల్లీ క్యాపిటల్స్ కూడా తమ ఆటగాళ్లు, సిబ్బంది సోషల్ మీడియా వాడకం విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. సామాజిక మాధ్యమాల్లో ఏం పోస్ట్ చేయాలి, వేటిని షేర్ చేయాలనే దానిపై సదరు ఫ్రాంచైజీ తమ ప్లేయర్లు, సహాయక సిబ్బందితోపాటు వారి కుటుంబ సభ్యులకు కూడా స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు సమాచారం. టీమ్ హోటళ్లు, జట్టు సభ్యులు కలిసి ఉన్నప్పుడు మధుర జ్ఞాపకాలుగా ఉంచుకోవడానికి ఫొటోలు, వీడియోలు తీసుకోవడానికి దిల్లీ క్యాపిటల్స్ అనుమతించింది. కానీ ఐపీఎల్ సీజన్ ముగిసిన తర్వాత సోషల్ మీడియాలో పంచుకునే షరతు పెట్టినట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్‌లో తీవ్రస్థాయిలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతుండటంపై బీసీసీఐ సీరియస్ అయింది. ఆటగాళ్లు, జట్లు భవిష్యత్తులోనూ, అలాగే తక్షణమే పాటించాల్సిన కఠిన నిబంధనలను రూపొందించింది. వాటిని తక్షణమే అమలులోకి తెచ్చింది. ఈ మేరకు అన్ని ఫ్రాంచైజీలకు అధికారికంగా సమాచారం అందించింది. ఈ నేపథ్యంలోనే ఫ్రాంచైజీలు తమ ప్లేయర్ల సోషల్ మీడియా వాడకంపై ఆంక్షలు విధిస్తున్నాయి.

## టీమ్ఇండియా టీ20 కెప్టెన్‌గా

# శ్రేయస్ అయ్యర్!

**టీమ్ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడే ఛాన్సుంది. పేలవ ఫామ్‌తో తంటాలు పడుతున్న సూర్యను సారథిగా తప్పించాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. 'స్కై' ఫామ్ అందుకుంటాడని కొంతకాలంగా వేచిచూస్తున్నప్పటికీ అతని ఆటతీరులో పెద్దగా మార్పు రాకపోవడంపై ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.**




ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026లో సారథిగా, బ్యాటర్‌గా రాణిస్తున్న శ్రేయస్ అయ్యర్‌ను తిరిగి టీ20 జట్టులోకి తీసుకుని కెప్టెన్సీ పగ్గాలు అప్పగిస్తారని బీసీసీఐ వర్గాలు పేర్కొంటున్నాయి. జూన్ ఆఖర్లో రెండు టీ20ల సిరీస్ కోసం భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జులై 1 నుంచి ఇంగ్లాండ్, భారత్ మధ్య ఐదు టీ20 సిరీస్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ ముగిసిన తర్వాత సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. అప్పుడే శ్రేయస్ కెప్టెన్సీపై ప్రకటన వచ్చే ఛాన్స్ ఉంది. అంతేకాకుండా వన్డేలు, టీ20లు రెండింటికీ ఒకే కెప్టెన్ ఉండాలని బోర్డు ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. అయ్యర్‌కు రెండు ఫార్మాట్ల బాధ్యతలను అప్పగించే అవకాశం ఉంది. "కొత్త టీ20 జట్టును ప్రకటించినప్పుడు కొన్ని మార్పులు ఉండొచ్చు. టీ20లు, వన్డేలకు ఒకే ఆటగాడు కెప్టెన్‌గా ఉండే దిశగా మేము ఆలోచిస్తున్నాము. ప్రస్తుతం మా దృష్టి ఈ రెండు ఫార్మాట్లపైనా ఉంది. యువ ప్రతిభను వెలికితీయడంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు కూడా అవకాశాలు కల్పించాలని బీసీసీఐ భావిస్తోంది. గత కొన్నేళ్లుగా శ్రేయస్ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. దురదృష్టవశాత్తూ అతను గాయాల బారినపడుతున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో తన జట్టును అద్భుతంగా ముందుకు నడిపిపస్తున్నాడు. అతను వైట్‌బాల్ కెప్టెన్సీకి ప్రధాన పోటీదారు" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

సూర్యకుమార్ నాయకత్వంలో 2026 టీ20 ప్రపంచ కప్‌ను టీమ్ఇండియా దక్కించుకున్న సంగతి తెలిసిందే. కెప్టెన్సీ రికార్డు బాగానే ఉన్నప్పటికీ ఆటగాడిగా విఫలమవుతుండటం అతనికి మైనస్‌గా మారింది. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో సూర్యకుమార్ ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి 195 పరుగులే చేశాడు. మరోవైపు, పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా ఉన్న శ్రేయస్.. 9 ఇన్నింగ్స్‌ల్లో 333 పరుగులు చేశాడు. అతని సారథ్యంలో పంజాబ్ మొదటి ఏడు మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు సాధించింది.




## ఎయిరిండియాలో వేతనం లేని సెలవులు

**న్యూఢిల్లీ :** ఉద్యోగులకు తాత్కాలిక సెలవులు ఇవ్వడం, బోనస్ వాయిదా వేయడం సహా పలు వ్యయ నియంత్రణ చర్యలపై ఎయిరిండియా బోర్డు సమావేశంలో చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల విమాన ఇంధన ధర పెరగడం, విదేశీ మార్గాల్లో చుట్టూ తిరిగి ప్రయాణించాల్సి వస్తున్నందున సంస్థ పలు ఇబ్బందులను ఎదుర్కొంటుండం ఇందుకు నేపథ్యం. గత ఆర్థిక సంవత్సరంలో ఎయిరిండియా గ్రూప్‌నకు రూ.22,000 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అంచనా. హరియాణాలోని కంపెనీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉదయం 11:30 గంటలకు బోర్డు సమావేశం మొదలైందని, మూడు గంటల పాటు అది కొనసాగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. చర్చలు ఏ అంశాలపై జరిగాయన్నది కంపెనీ బయటకు వెల్లడించలేదు. అయితే 2025-26 ఆర్థిక గణాంకాలు, వ్యయ నియంత్రణ చర్యలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వ్యయ నియంత్రణలో భాగంగా ఉద్యోగులను వేతనం లేని సెలవుల్లోకి పంపడంతో పాటు బోనస్ చెల్లింపు వాయిదా తదితరాలనూ పరిశీలించినట్లు తెలుస్తోంది. బోర్డుకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. కొత్త సీఈఓ ఎంపిక అంశం కూడా చర్చకొచ్చినట్లు సమాచారం. ప్రస్తుత సీఈఓ, ఎండీ క్యాంప్‌బెల్ విల్సన్ ఈ ఏడాదిలోనే నిష్క్రమిస్తున్న విషయం తెలిసిందే. ఈ సమావేశ వివరాలను క్యాంప్‌బెల్ విల్సన్ శుక్రవారం వెల్లడించే అవకాశం ఉంది.



# కలర్ ఫుల్ న్యూ ఇయర్ స్పెషల్

టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఎన్నో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఎన్నో సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. చాలా తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారి స్టార్ హీరోలకు జోడీగా నటించిన ముద్దుగుమ్మ రకుల్. ఈ అమ్మడు తెలుగు లో చేసిన సినిమాలు ఎన్నో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సాధించాయి. ప్రస్తుతం ఈ అమ్మడు పెద్దగా సినిమాలు చేయకున్నా కూడా సోషల్ మీడియాలో సందడి చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు సోషల్ మీడియాలో సందడి చేసింది. ఈసారి న్యూ ఇయర్ వేడుకను తన సన్నిహితులు మరియు మిత్రులతో జరుపుకున్న రకుల్ ఆ ఫోటోను షేర్ చేసింది. రకుల్ షేర్ చేసిన ఫోటోల్లో ఆమె ప్రియుడు జాకీ భగ్నాని తో పాటు ఇంకా చాలా మంది టాలీవుడ్ మరియు బాలీవుడ్ సెలబ్రెటీలు ఉన్నారు. రకుల్ కు అత్యంత ఆప్త మిత్రురాలిగా పేరు దక్కించుకున్న మంచు లక్ష్మి మరియు సీరత్ కపూర్ ఇంకా ప్రగ్యా జైస్వాల్ లు కూడా ఈ పార్టీలో పాల్గొన్నారు. రకుల్ న్యూ ఇయర్ పార్టీ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మీరు ఒక లుక్కేయండి.

# మణిశర్మ ఆవేదన




ఇప్పటికీ చాలా మంది మణిశర్మ బాణీలు కట్టిన పాటలను వింటూ ఉంటారు. చెప్పాలంటే.. 1998 నుంచి 2011 వరకు టాలీవుడ్ లో మెలోడీ బ్రహ్మ యుగం నడిచిందనే చెప్పొచ్చు. ఈ పేరు వినగానే ఆయన మ్యూజిక్ అందించిన సూపర్ హిట్ పాటలు గుర్తొస్తాయి. స్టార్ హీరోలు బాలకృష్ణ, వెంకటేశ్, మహేశ్ బాబు, పవన్ కల్యాణ్.. అలా ప్రతీ హీరో కెరీర్ లో మణిశర్మ ఇచ్చిన ఆల్బబ్ కచ్చితంగా ఉంటుంది. ఇక మెగాస్టార్ కెరీర్ లో అయితే చెప్పనక్కర్లేదు.. లైఫ్ టైమ్ గుర్తుండిపోయేలా అనేక ఆల్బమ్స్, ఎలివేషన్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్లు ఇచ్చారు. ఇప్పటికీ చాలా మంది మణిశర్మ బాణీలు కట్టిన పాటలను వింటూ ఉంటారు. చెప్పాలంటే.. 1998 నుంచి 2011 వరకు టాలీవుడ్ లో మెలోడీ బ్రహ్మ యుగం నడిచిందనే చెప్పొచ్చు. ఆ సమయంలో ఎన్నో వందల అద్భుతమైన పాటలతోపాటు మర్చిపోలేని బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ను మణిశర్మ ప్రేక్షకులకు అందించారు. కానీ అలాంటి మణిశర్మ ఇప్పుడు ఛాన్సులు కోసం బాధపడుతున్నట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా మణిశర్మ అడపాదడపా సినిమాలను మాత్రమే చేస్తున్నారు. ఇండస్ట్రీలోని కొత్త మ్యూజిక్ డైరెక్టర్లు పెరగడం, వేరే ఇండస్ట్రీ నుంచి సంగీత దర్శకులను తెచ్చుకోవడం వల్ల ఆయనకు అవకాశాలు బాగా తగ్గాయి. 2023లో మణిశర్మ నుంచి ఒకే ఒక్క సినిమా వచ్చింది. 2022లో అది కూడా లేదు. ఇప్పుడు మణిశర్మ చేతిలో కేవలం రెండు సినిమాలే ఉన్నాయి. తాజాగా మణిశర్మ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు ఎక్కువ అవకాశాలు రాకపోవడంపై స్పందించారు. "మహేశ్ బాబు నా తమ్ముడు. అతడు నన్ను చాలా నమ్మాడు. మా చివరి సినిమా వరకు ఆ నమ్మకాన్ని అలాగే నిలబెట్టుకున్నాను. కానీ ఏమి జరిగిందో నాకు తెలియదు. మా చివరి చిత్రం తర్వాత అతడు నన్ను ఎప్పుడూ పిలవలేదు. పవన్‌కల్యాణ్ ఖుషిలోని చెలియా సాంగ్ను కంపోజ్ చేశాను. గుడుంబా శంకర్‌లో అన్ని పాటలను కూడా నేనే కంపోజ్ చేశాను. ఆ పాటలను కంపోజ్ చేస్తున్నప్పుడు మేమిద్దరం డ్యాన్స్ చేశాం, పాడాం, చాలా ఎంజాయ్ చేశాం. కానీ అతడు కూడా నాకు ఛాన్స్ ఇవ్వట్లేదు" అని మణిశర్మ చెప్పారు. నేను హర్ట్ అయ్యేది ఒకటే. మహేశ్, పవన్ లాంటి స్టార్ హీరోలు అందరికీ ఒక ఛాన్స్ ఇవ్వాలి. తమన్ కు ఒకటి, దేవి కి ఒకటి, నాకు ఒకటి. పోనీ వాళ్లకు రెండు, నాకు ఒకటి ఇచ్చినా ఆడియన్స్ కు కొత్త కొత్త మ్యూజిక్ అందుతుంది. ఇది నా వరకు నేనే అనుకుంటాను. వాళ్లను అడగలేను" అంటూ మణిశర్మ తన మనసులోని బాధను బయటపెట్టారు. ప్రస్తుతం మణిశర్మ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఒకప్పటి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్, ఎంతోమంది హీరోలకు కెరీర్ బెస్ట్ ఆల్బమ్స్ ఇచ్చిన ఆయన.. ఇప్పుడు ఇలా ఛాన్సులు కోసం బాధపడడం... హార్ట్ టచింగ్ గా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.



# ఆల్‌టైమ్ ఇండస్ట్రీ రికార్డ్..

'సలార్' సినిమా ఎవ్వరూ ఊహించని విధంగా బాక్సాఫీసు వద్ద బిగ్ జంప్ చేసింది. 11వ రోజు గల్లాపెట్టిని గల్లుగల్లుమనిపించింది. దీంతో ప్రభాస్ సినిమా 11వ రోజు ఆల్ టైమ్ రికార్డ్ నెలకొల్పింది. ప్రపంచ వ్యాప్తంగా 'సలార్' షేర్ కూడా రూ.300 కోట్లు దాటింది.

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన 'సలార్' మూవీ 11వ రోజు ఆల్‌టైమ్ ఇండస్ట్రీ రికార్డు నెలకొల్పింది. 'బాహుబలి 2', సినిమాలకు వెనక్కి నెట్టి ఎవ్వరూ ఊహించని విధంగా తెలుగు రాష్ట్రాల్లో బాక్సాఫీసు వద్ద అదరగొట్టింది. ఏపీ, తెలంగాణలో 11వ రోజు 'సలార్' రూ.8.28 కోట్ల మేర షేర్ వసూలు చేసి వహ్వా అనిపించింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో 'సలార్' మొత్తం 11 రోజుల షేర్ రూ.145 కోట్లు దాటిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అయితే 11 రోజుల్లో 'సలార్' మూవీ రూ.312 కోట్లకు పైగా షేర్ రాబట్టిందని సమాచారం. మొత్తం మీద బాక్సాఫీసు వద్ద వెనకబడిందనుకున్న 'సలార్' ఒక్కసారిగా పుంజుకుంది. అయితే, ఈ ఊపు అలాగే కొనసాగడం కష్టమే. నిజానికి తెలుగు రాష్ట్రాల్లో 'సలార్' కలెక్షన్ ఆరో రోజు నుంచి తగ్గుకుంటూ వచ్చింది. ఆరో రోజు ఈ చిత్రం తెలుగు రాష్ట్రాల్లో రూ.4.35 కోట్ల షేర్ వసూలు చేసింది. 7వ రోజు అయితే రూ.2.22 కోట్ల మేర షేర్ వచ్చింది. 8వ రోజు రూ.1.71 కోట్ల మేర షేర్ వసూలైంది. అయితే, 9వ రోజు అంటే శనివారం నుంచి మళ్లీ పుంజుకుంది. ఇక 11వ రోజు సోమవారం కొత్త సంవత్సరం ప్రారంభంకావడంతో ప్రేక్షకులు 'సలార్' థియేటర్లకు క్యూ కట్టారు. దీంతో ఒక్కసారిగా కలెక్షన్స్ భారీ స్థాయిలో పెరిగాయి. ఏపీ, తెలంగాణలో 'సలార్' రోజువారీ కలెక్షన్స్ (షేర్) అంచనా ఇలా.. తొలిరోజు: రూ. 50.29 కోట్లు, 2వ రోజు: రూ. 21.23 కోట్లు, 3వ రోజు: రూ. 22.40 కోట్లు, 4వ రోజు: 18.05 కోట్లు, 5వ రోజు: రూ.10 కోట్లు, 6వ రోజు: రూ.4.35 కోట్లు, 7వ రోజు: రూ.2.22 కోట్లు, 8వ రోజు: రూ.1.71 కోట్లు, 9వ రోజు: రూ. 2.60 కోట్లు, 10వ రోజు: 2.77 కోట్లు, 11వ రోజు: రూ.8.28 కోట్లు, మొత్తం: రూ.145.09 కోట్లు, ప్రపంచ వ్యాప్తంగా అయితే 'సలార్' 11 రోజుల షేర్ కలెక్షన్ రూ.312.24 కోట్లుగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా గ్రాస్ రూ.578 కోట్లు దాటినట్టు సమాచారం.

# ట్రైలర్ డేట్ ఫిక్స్..



సూపర్ స్టార్ మహేశ్ బాబు 'గుంటూరు కారం' సినిమా సంక్రాంతికి విడుదల అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. 'గుంటూరు కారం' సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమాతో మహేశ్ పలు బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టే అవకాశం ఉందని చాలా రోజులుగా సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. కల్ట్ క్లాసిక్స్ అతడు, ఖలేజా తర్వాత మహేష్- త్రివిక్రమ్ కలిసి చేస్తున్న మూడో సినిమా ఇది. ఇక ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించారు. ఇక తాజాగా ఈ సినిమా ట్రైలర్ డేట్‌ను అనౌన్స్ చేశారు.

అభిమానులతో ఇటీవల ట్విట్టర్ ఇంటరాక్షన్‌లో ప్రొడ్యూసర్ నాగ వంశీ ట్రైలర్ రిలీజ్ డేట్ గురించి చెప్పారు. జనవరి 6న ట్రైలర్ వస్తుందన్నారు. అలాన్ థమన్ ఇప్పటికే ఫస్టాఫ్ రీ-రికార్డింగ్‌ను పూర్తి చేశాడని.. అవుట్‌పుట్ అద్భుతంగా ఉందంటూ వంశీ చెప్పారు. జనవరి 7 నుంచి థియేటర్ల లిస్టింగ్ మొదలవుతుందని.. విడుదల గురించి పెద్దగా ఆందోళన చెందవద్దని ఫ్యాన్స్‌కి ధైర్యం చెప్పారు. ఆఖరి 45 నిమిషాలు.... "ఇక సినిమా చివరి 45 నిమిషాలు ఫైట్ సీక్వెన్స్‌లు, భావోద్వేగాలు, కుర్చీ మడతపెట్టి పాటలతో అద్భుతంగా ఉంటుంది. గుంటూరు కారంతో భారీ హిట్ సాధిస్తున్నాం. థియేటర్ల సంగతి నేను చూసుకుంటాను. సినిమాను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లడం అభిమానుల బాధ్యత" అంటూ మరోసారి వంశీ అన్నారు.

ఇక ఈ మాటలకి మహేశ్ ఫ్యాన్స్ ఉత్సాహం రెట్టింపు అయిపోయింద. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం అందించాడు. ఈ చిత్రంలో జగపతి బాబు, ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, రాహుల్ రవీంద్రన్, వెన్నెల కిషోర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

కుర్చీ వివాదం... ఇక ఈ చిత్రం నుంచి ఇటీవల రిలీజైన కుర్చీ మడతపెట్టి సాంగ్‌పై సోషల్ మీడియాలో గట్టిగానే ట్రోలింగ్ జరుగుతుంది. మహేశ్ బాబు లాంటి స్టార్, త్రివిక్రమ్ లాంటి డైరెక్టర్ తమ సినిమాలో ఇలాంటి బూతును ఎంకరేజ్ చేసి సాంగ్ లిరిక్స్‌లో పెడతారా అంటూ కొంతమంది నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. కానీ మహేశ్ ఫ్యాన్స్ మాత్రం అది ట్రెండింగ్‌లో ఉంది వాడితే తప్పేంటి అంటూ డిఫెండ్ చేస్తున్నారు. కానీ ఎవరు ఏమనుకున్నా మాత్రం తన మాటను పాటగా మార్చిన థమన్‌కి కుర్చీ తాత పెద్ద థ్యాంక్స్ చెప్పాడు. అలానే తనకి ఆర్థికంగా కూడా సహాయం చేశారంటూ ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. కుదిరితే మహేశ్ పక్కన రెండు స్టెప్పులు వేసే అవకాశం కూడా కల్పించాలంటూ కోరుతున్నాడు. మొత్తానికి గుంటూరు కారం జనవరి 12న థియేటర్లలో రాబోతుంది.

# వరుణ్ మిసెస్.. ప్రభాస్ టైటిల్!



మెగా హీరో వరుణ్ తేజ్ తో పెళ్లి తర్వాత లావణ్య త్రిపాఠి కొత్తగా ఇంకా ఏ సినిమాలకు కమిట్ అవ్వలేదు. త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ ను షురూ చేసే ఆలోచనలో లావణ్య త్రిపాఠి ఉన్నట్లుగా తెలుస్తోంది. మెగా హీరో వరుణ్ తేజ్ తో పెళ్లి తర్వాత లావణ్య త్రిపాఠి కొత్తగా ఇంకా ఏ సినిమాలకు కమిట్ అవ్వలేదు. త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ ను షురూ చేసే ఆలోచనలో లావణ్య త్రిపాఠి ఉన్నట్లుగా తెలుస్తోంది. ఈ అందాల రాక్షసి అంతకు ముందు ఓ వెబ్ సిరీస్ తో రాబోతుంది. లావణ్య త్రిపాఠి సినిమాలతోనే కాకుండా వెబ్ సిరీస్‌తో కూడా మెప్పించేందుకు సిద్ధం అన్నట్లుగా త్వరలో డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ద్వారా ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ వెబ్ సిరీస్ కి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. మిస్ పర్ఫెక్ట్ అంటూ లావణ్య త్రిపాఠి రాబోతుంది. ప్రభాస్ మిస్టర్ పర్ఫెక్ట్ ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు అదే తరహా టైటిల్ తో అందాల రాక్షసి వెబ్ సిరీస్ తో రాబోతున్న నేపథ్యంలో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. లావణ్య త్రిపాఠితో పాటు అభిజిత్, అభిజ్ఞ ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో రూపొందిన ఈ కామెడీ వెబ్ సిరీస్ ని అతి త్వరలో హాట్ స్టార్ స్ట్రీమింగ్ చేయబోతుంది. మరో వైపు తమిళ్ లో కూడా లావణ్య ఒక సినిమాను చేసింది. ఆ సినిమా విడుదలకు



# టాలీవుడ్ కాకపోతే బోలెడు

జెర్సీ సినిమాతో తెలుగు ఆడియన్స్‌ను పలకరి ంచింది శ్రద్ధా శ్రీనాథ్. కానీ ఆ తర్వాత తెలుగు సినిమాలు పెద్దగా పట్టించుకోలేదు. ఇన్నేళ్ల తర్వాత తాజాగా సైంధవ్ సినిమాలో కనిపించబోతుంది. కన్నడ బ్యూటీ శ్రద్ధా శ్రీనాథ్ కల్ట్ క్లాసిక్ 'జెర్సీ' సినిమాతో తెలుగులో గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఆ తర్వాత పెద్దగా తెలుగు సినిమాలు ఏం చేయలేదు. ఇప్పుడు సంక్రాంతికి విడుదలవుతున్న వెంకటేష్ 'సైంధవ్' చిత్రంలో శ్రద్ధ కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో తెలుగు సినిమాలు చేయకపోవడానికి గల రీజన్ చెప్పింది శ్రద్ధా. "నాకు స్క్రిప్ట్ నచ్చకపోతే సినిమా చేయను. నా స్టాండర్డ్స్ చాలా ఎక్కువ. జెర్సీ తర్వాత నేను చేసే సినిమా ఏదైనా సరే దాని కంటే ఎక్కువ ఉండాలి లేదా సమానంగా అయినా ఉండాలి. అంతేకానీ దాని కంటే తక్కువగా ఏ సినిమా చేయను. నిజానికి జెర్సీ తర్వాత నాకు చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ అవన్నీ ఒకే మూస పద్ధతిలో ఉన్నాయి." అంటూ శ్రద్ధా చెప్పింది. "తల్లి పాత్రలు చేయడానికి కూడా నాకు ఓకే. కానీ అందులో ఎలాంటి గొప్పతనం లేకుండా జస్ట్ తల్లి క్యారెక్టర్ మాత్రమే అంటే నేను చేయను. నాకు సినిమాలు చేయడానికి చాలా ఇండస్ట్రీలు ఉన్నాయి. నాకు ఎప్పుడూ పని ఉంటుంది. కానీ వర్క్ కోసం ఏది పడితే అది చేసే వ్యక్తిని నేను కాదు. ప్రస్తుతం ఇండియన్ ఇండస్ట్రీ నుంచి చాలా అద్భుతమైన సినిమాలు వస్తున్నాయి. ఇంకా లెవెల్ అప్ కావాల్సిన సమయం వచ్చింది" అని శ్రద్ధా శ్రీనాథ్ చెప్పుకొచ్చింది. సైంధవ్ సినిమాతో... 2019లో వచ్చిన జెర్సీ పెద్ద హిట్ అయిన తర్వాత 2020లో 'కృష్ణ అండ్ హిజ్ లీల' సినిమా చేసింది శ్రద్ధా. ఇందులో డీజే టిల్లు ఫేమ్ సిద్ధు జొన్నలగడ్డతో జోడి కట్టింది. ఇక ఆ తర్వాత ఒక్క తెలుగు సినిమా కూడా చేయలేదు. అయితే ఇటీవల ఓటీటీ వేదికగా 'ఇరుగపట్రు' అనే తమిళ చిత్రంతో ఆడియన్స్‌ను పలకరించింది. విడాకులు తీసుకోవాలనుకుంటున్న జంటల మధ్య ఉండే సంఘర్షణను తెలియజేసి, వారి మధ్య ఉన్న ప్రేమను గుర్తిం చేలా చేసే ఈ పాత్రలో శ్రద్ధా జీవించేసింది. ఈ సినిమా ఓటీటీలో హిట్ అవ్వడంతో మరోసారి తెలుగులో ఆఫర్లు పెరిగాయి. కానీ శ్రద్ధా ఆచితూచి ప్రాజెక్టులు సెలక్ట్ చేసుకుంటుంది. అందులో భాగంగానే సైంధవ్ సినిమాకి ఓకే చెప్పింది.



# డెవిల్ బాక్సాఫీస్.. అమెరికా లెక్కలిలా!

నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా నటించిన డెవిల్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా నటించిన డెవిల్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. వరల్డ్ వైడ్ గా మొదటి రోజు ఈ సినిమా.. సాలిడ్ వసూళ్లు రాబట్టింది. కల్యాణ్ రామ్ కెరీర్ లోనే బెస్ట్ ఓపెనింగ్స్ అందుకున్న సినిమాల్లో ఒకటిగా డెవిల్ నిలిచింది. అయితే అమెరికాలో డెవిల్ మూవీ మంచి వసూళ్లు రాబడుతోంది. కల్యాణ్ రామ్ కెరీర్ లో యూఎస్ లో అత్యధిక గ్రాస్ సాధించిన రెండో చిత్రంగా నిలిచింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. యూఎస్ లో డెవిల్ మ్యానియా కంటిన్యూ అవుతున్నట్లు తెలిపింది. ఈ సినిమా విషయంలో ఫస్ట్ రోజు భిన్నమైన అభిప్రాయాలు వచ్చినప్పటికీ.. ఇప్పుడు జనాలకు నెమ్మదిగా ఎక్కుతున్నట్లుగా అనిపిస్తోంది. మెల్లగా వసూళ్లు పెరుగుతున్నాయి. గత శుక్రవారం (డిసెంబర్ 29) రిలీజైన డెవిల్ మూవీ నాలుగో రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.3.25 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇది తొలి రోజు కంటే కూడా ఎక్కువ కావడం విశేషం. నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.15.5 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో షేర్ కేవలం రూ.7.5 కోట్లు మాత్రమే. కిల్లర్ కి ఇన్ని రూపాలా అయితే రిలీజ్ కు ముందు డెవిల్ ఏకంగా రూ.20 కోట్ల బిజినెస్ చేసింది. ఆ లెక్కన డెవిల్ బ్రేక్ ఈవెన్ సాధించడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. హాలీడే సీజన్ ముగియడంతో కలెక్షన్లు పడిపోయే అవకాశం ఉంది. రెండో వీకెండ్ సమయానికి డెవిల్ అసలు ఎన్ని స్క్రీన్లలో ఉంటుందో కూడా చెప్పలేదు. ఆ తర్వాత వారం సంక్రాంతి సినిమాలు రిలీజ్ కు సిద్ధంగా ఉన్నాయి. దీంతో డెవిల్ కు నిరాశ తప్పేలా లేదు. భారీ బడ్జెట్ తో ఈ సినిమాను అభిషేక్ పిక్చర్స్ బ్యానర్ పై అభిషేక్ నామా ఈ చిత్రాన్ని నిర్మించడంతోపాటు దర్శకత్వం వహించారు. నిజానికి నవీన్ మేడారం చాలా వరకు కూడా సినిమాను చిత్రీకరించినా.. తర్వాత ప్రొడ్యూసర్ తో విభేదాల కారణంగా తప్పుకున్నారు. 2022లో బిగ్గెస్ట్ మూవీ హిట్ గా నిలిచిన బింబిసార తర్వాత కల్యాణ్ రామ్ నటించిన అమిగోస్ ఫ్లాప్ అయింది. ఇప్పుడు డెవిల్ తో మళ్లీ గాడిలో పడాలనుకున్న కల్యాణ్ రామ్ ఆశలు తీరేలా లేవు.

# ది బెస్ట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్..!




తెలుగు ప్రేక్షకుల దగ్గర ఉన్న ఒక మంచి ఏంటంటే సినిమా నచ్చితే అందులో ఉన్న హీరో మనకు తెలిసిన వారా కాదా అనే భావన లేకుండా సినిమా హిట్ చేస్తారు.

తెలుగు ప్రేక్షకుల దగ్గర ఉన్న ఒక మంచి ఏంటంటే సినిమా నచ్చితే అందులో ఉన్న హీరో మనకు తెలిసిన వారా కాదా అనే భావన లేకుండా సినిమా హిట్ చేస్తారు. కొత్త వారిని ప్రోత్సహించడంలో తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ముందుంటారు. అందుకే ఏడాదిలో తెలిసిన వారు స్టార్ సినిమాల కన్నా కొత్త వారితో చేసే ప్రయత్నాలే ఎక్కువ. ఈ క్రమంలో ప్రేక్షకులను మెప్పించడం కోసం శంకర్ డైరెక్షన్ ప్రణం దేవరాజ్ హీరోగా చేస్తున్న సినిమా శ్రీకారం చుట్టారు. ప్రణం దేవ రాజ్ హీరోగా శంకర్ డైరెక్షన్ లో పి.హరికృష్ణ గౌడ్ నిర్మిస్తున్న సినిమా నేడు ముహూర్త కార్యక్రమాలు జరుపుకుంది. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా హరి క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 లో తెలుగు, కన్నడ భాషల్లో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. సినిమా ముహూర్త కార్యక్రమా నికి ఆకాష్ పూరీ గెస్ట్ గా వచ్చారు. ఆకాష్ పూరీ క్లాప్ కొట్టగా దేవరాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి తణికెళ్ల భరణి గౌరవ దర్శకత్వం వహిం చారు. ఈ సినిమాకు శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తు న్నారు. బాల సరస్వతి సినిమాటోగ్రఫీ గా పనిచేస్తున్నారు. ఇది నా మొదటి సినిమా.. అవకాశం ఇచ్చిన నిర్మాత హరి గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో పూర్తి కుటుంబ కథా చిత్రంగా ఈ సినిమా వస్తుందని అన్నారు. సినిమా ఫస్ట్ షెడ్యూల్ ఈ నెల 3వ వారం నుంచి హైదరాబాద్, వైజాగ్ లో షూట్ చేస్తామని అన్నారు. సినిమా నిర్మాణం అంటే చాలా ప్యాషన్ ఉండాలి. అలాంటి ప్యాషన్ తో హరి గౌడ్ నిర్మాణం రంగలోకి వచ్చారు. అందుకు సంతోషంగా ఉందని అన్నారు తణికెళ్ల భరణి. దేవరాజు పాన్ ఇండియా యాక్టర్ ఎన్నో అవార్డులు సాధించారు. ఆయన వారసత్వాన్ని వాళ్ల అబ్బాయి ప్రణం దేవరాజ్ పుణికిపుచ్చుకుని ఈ రంగంలోకి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటికే కన్నడలో మంచి పేరు తెచ్చుకున్న ప్రణం దేవరాజ్ ఈ సినిమాతో తెలుగు లోకి వస్తున్నారు. శంకర్ చాలా ప్రతిభ వున్న దర్శకుడు. ఈ చిత్రం పెద్ద విజయం సాధించి అందరికీ పేరు ప్రతిష్టలు తీసు రావాలని అన్నారు తణికెళ్ల భరణి. కిల్లర్ కి ఇన్ని రూపాలా హీరో ప్రణం దేవరాజ్ మాట్లాడుతూ.. ఇది నా మూడో సినిమా. మంచి ఫ్యామిలీ ఎంటర్ టైన్మెంట్ తో వస్తున్న కథ ఇది. మంచి లవ్‌స్టోరీ, యాక్షన్‌తో వస్తుంది. మీ అందరి ప్రోత్సాహం కావాలని అన్నారు ప్రణం దేవరాజ్. దేవరాజ్ మాట్లాడుతూ.. శంకర్ అద్భుతమైన కథను రాసుకున్నారు. కథ బాగుంది..హరి గౌడ్ మంచి అభిరుచి ఉన్న నిర్మాత. మంచి టీం కలసి చేస్తున్న సినిమా తప్పకుండా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమాకు మీ అందరి ఆశీస్సులు ఉండాలని అన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ.. ఇది మా మొదటి ప్రొడక్షన్. మమ్మల్ని ఆశీర్వదించడానికి వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు. మంచి కథతో వస్తున్నాం ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుతున్నామని అన్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.